ఘనతలోపెఅగ్రస్థానం
నూర్జహాన్ హెయిరాయిల్
కేశభద్రతకొరకు

దీనినివాడినతో తన్నదులవృద్ధిపొందు
తశతములను ఉంగిరములవలె వేయును
దారకనిచాటలేదు!
(నూర్జహాన్ సెంట్సు కంపెనీ ప్రకాశకులు.)

సంగ్రహ ప్రకటనలు

ఏజంట్లు కావలెను

మా జంపకానాలకు, దుప్పట్లకు అర్డర్లు కాన్వాస్ చేసే నిమిత్తం ఆంధ్ర ఏజంట్లు కావలెను.
BALAN TEXTILES, Jambai P. O. (Via) Bhavani.

సినిమాతారల కేలండర్లు
సినిమాతారల, దైవముల కేలండర్లు అమ్ముటకు ఏజెంట్లు కావలెను. 8 వ. పై. వంపిన నమూనా లుచితం. ఒరిజినల్ ఫోటోలు కూడా లభించును.
దుర్గా కేలండరు డిస్ట్రిబ్యూటర్స్, రావు మందిరం వీధి, విజయవాడ—2.

కావలెను

మా బిస్కట్లు, కన్ఫెక్షనరీ అమ్మకమునకు మద్రాసు స్టేట్‌కు సోల్ డిస్ట్రిబ్యూటర్లు కావలెను. ఆసక్తికలిగి ఈ వ్యాపారములో అనుభవముకలిగిన పరములుమాత్రము వ్రాయవలెను.
Bharat Biscuits Mfg. Co., P. O. Box 251, KANPUR.

కండు 70 నుంచి 90 హెచ్. పి. లేక ఒక 150 హెచ్. పి. హారిజంటల్ స్లో స్పీడ్ డీజెల్ ఇంజను, లేక డీజెల్ ప్యూయల్‌ది కావలెను. క్రొత్తది లేక పనిచేయు కండిషనులోవున్న మంచి సెకండ్‌హాండ్ ఇంజను. స్వంతదార్లవద్ద నుంచి మాత్రమే ఆర్డరు కోరబడుచున్నవి. పోస్టు బాక్సు నెం. 267, మద్రాసు-1 కి వ్రాయండి.

కొండర్లు కోరబడుచున్నవి

ఆంధ్రా యూనివర్శిటీ, వాల్తేరు
ఆంధ్రా యూనివర్శిటీ డిస్పెన్సరికి వెనుక ఉన్న పశుశాలకు పునర్నిర్మాణము మరియు రీమాడెలింగ్ చేయు పనికి సీలువేసిన టెండర్లు వాల్తేరు, ఆంధ్ర యూనివర్శిటీ రిజిస్ట్రారుగారిచే 13—4—59 సోమవారం సా. 4 గం.ల వరకు తీసికొనబడును. షెడ్యూల్లు, స్పెసిఫికేషన్లు వాటి ఖరీదు క్రింద రు. 4/— పంపుచు రిజిస్ట్రారు గారికి వ్రాసి పొందవచ్చును.
జి. వి. ఎస్. ఎల్. నరసింహం, అసిస్టెంట్ రిజిస్ట్రారు, (అక్కౌంట్స్) యూనివర్శిటీ ఆఫీసు, వాల్తేరు, 26—3—59

ప్రకటన

స్వయముగా చక్కని ఇంగ్లీషు సులువుగా నేర్చుకొను పెట్లు ?
కేవ ఫారం మండి Matriculation, S.S.L.C. పరీక్ష వరకు కావలసిన ఇంగ్లీషు ఒక్క నెలలో ఈ "Self-instructor-in-English Grammar" (తెలుగు-ఇంగ్లీషు) తప్పక నేర్పి తీరును. ఎవరూ నేర్చ లక్కరలేదు. వెల: రు. 2.25 వ. పై.
Apply to M. D. Devadanam Gudivada P.O. Kristna Dt.

జ్యోతిష్యం

ఐదు ప్రశ్నలు వ్రాసి కవరులో వేసి మీ పేలు వేసి పంపిన కవరు విప్పకనే పరిష్కారమైన ఫలితములు వ్రాసి మీ కవరులోనికే చేర్చి వి. పి. చేయుటకు రు. 2/—
శ్రీ దేవి ప్రసన్న, బెంగుళూరు—2.

టెండరు నోటీసు

పట్టిచెరుకూరు పంచాయతీ
గుంటూరు తాలూకా, పట్టిచెరుకూరు పంచాయతీలోని రేడియో కంరీడింగ్ రూమును నిర్మించుటకుగాను టెండర్లు 15—4—59 సా. 2 గంటల వరకు తీసుకొనబడును. టెండర్లు వెంటనే తెరువబడును. వివరములు 15—3—59 తేదీ ఆంధ్రప్రభలో చూచుకొనవలెను.
(సం) మన్నె చినసాగయ్య, ప్రెసిడెంట్.

కృష్ణా జిల్లా బోర్డు ఆఫీసు, చిలకలపూడి
కృష్ణా జిల్లా బోర్డు యాజమాన్యము క్రింద 2 వ రిలీవు స్కీమునందు తెరువబడిన బోర్డు ఎలిమెంటరీ పాఠశాలలకు 1958—59 సం. నకు ఫర్నిచరు సప్లయి చేయుటకు సీలు వేయబడిన టెండర్లు, కృష్ణా జిల్లా బోర్డు స్పెషల్ ఆఫీసరుగారిచే గాని, వారిచేత అనుమతి పొందిన వారిచే గాని చిలకలపూడి జిల్లాబోర్డు ఆఫీసు నందు 13—4—59 వ తేది సాయంకాలము 3 గంటల వరకును, బోధన పరికరములకు గాను 15—4—59 వ తేది సాయంత్రము 3 గంటలవరకును తీసుకొనబడును. ఒక్కొక్క టెండరు ఫారము ఖరీదు రు. 3—06 కట్టి జిల్లాబోర్డు ఆఫీసులో తీసుకొనవచ్చును. ఇతర సమాచారములు జిల్లాబోర్డు ఆఫీసు పనిచేయు కాలమునందు తెలిసికొనవచ్చును.
(సం) పి. లక్ష్మీపతి, పర్చసింగ్ అసిస్టెంటు టు ది స్పెషల్ ఆఫీసర్.

రెడ్డి అండ్ కో. 1920
బీడీలు
బాల్య, మహాపాడు, చర్మ, సుఖ, వ్యాధులకు, గ్యారంటీ చికిత్స
శ్రీకృష్ణాశ్రమము గోపాలపురం P.O. కూచిపూడి దాపలకల్లు
శిక్షణ సలహా ఉచితము

చిన్నకథ

"రాగజ్వాల"

వైశాఖమాస ఋతువు సగంగడిచింది. పొన్న లక్ష్మీ ప్రభవమాసం పొందుచోంది. భోగిపండుగ నాటి తెల్లవారు ఝామున. దిక్కులన్నీ పొగమంచు శాలువలు కప్పుకున్నాయి. ఆకాశం హిమబిందువుల ఆనంద బాష్పాలు జారుస్తోంది. వలువని చీకటి కడలిలో ముసుకలు వేస్తోంది లోకం. నిశ్శబ్ద దేవత కౌగిలింతలో పారవశ్యం పొందుతోంది ప్రకృతి.

తెల తెలవారుతోంది—పల్లెటూరు—పిల్లల కోలాహలం—వీధులో, భోగి మంటలు—

'కొక్కొరో కో' రవములు నిశ్శబ్దం నీవుమీద చెళ్ళున చరుస్తున్నాయి. పిల్లలు వేసుకుంటూన్న భోగి మంటలు చీకటిని దొక్కలోతన్నుతున్నాయి. ప్రాగ్దిశలో అరుణ రేఖలు అల్లుకుంటున్నాయి.

పల్లెకు పశ్చిమాన్నున్న తాటి తోపులో పెద్ద శబ్దం అయింది. కళ్ళు మిరుమిట్లు గొల్పే కాంతి పుంజం తాటి చెట్లను చుట్టివేసింది. ఈలలు వేసుకుంటూ పిల్లలంతా అటు పరుగెత్తారు. గచ్చు పాదల్లో పెద్ద మంట! తుప్పలు, పాదలు, ముళ్ళ కంచెలు, రెండు మూడు తాడి చెట్లు, పొడుగాటి అల్యూమినం లేకులు—బగ్గు భగ్గున మండిపోతున్నవి.

"ఎంత పెద్ద భోగిమంటో!"—అనుకున్నారు పసిపిల్లలు కొందరు.

"విమానం కూలింది! విమానం కూలింది!" అంటూ కేకలు పెట్టారు కొంచెం పెద్ద పిల్లలు.

చోద్యం చూడడానికి పోగయ్యారు జనం. అప్పటికే చాలా భాగం కాలిపోయింది విమానం. నలుగురు వ్రయాణీకులు చర్మంఅంతా కాలిపోయి తెల్ల తెల్లగా, నల్ల నల్లగా, భయంకరంగా పడి వున్నారు. ఒక వ్యక్తి మాత్రం ఆ మంటలక్కొంచెం దూరంగా స్పృహతప్పి పడివున్నాడు. మోకాళ్ళవరకూ కాళ్ళు కాలిపోయాయి. ముఖమంతా రక్తంతో తడిసి వుంది. చెయ్యెత్తు మనిషి, దృఢ శరీరం, నల్లని గడ్డం, మెలితిరిగిన మీసాలు, చిట్టిపోయిన నల్ల కళ్ళజోడు, మిలిటరీ దుస్తులు, భుజాలమీద లోహపు అక్షరాలు, జేబుమీద మూడు సింహాల బొమ్మలు, నాలుగు నక్షత్రాలు—రెండు వచ్చని, రెండు ఎర్రని—

నలుగు రైదుగురు ఆ వ్యక్తిని సాయంపట్టి వూళ్ళో మునసుబుగా రింటికి తీసుకెళ్ళారు. ఆచార్యులుగారు వచ్చి వైద్యం చేశారు. కాని స్పృహ రాలేదు. మునసబు పట్టణం వెళ్లి డి.ఎస్.పి. ఆఫీసులో చెప్పాడు. సాయంకాలానికి ఆ పల్లెకు పది జీప్ కార్లు, పది లారీలు వచ్చాయి. పోలీసు అధికారులు, పెద్ద పెద్ద మిలిటరీ ఆఫీసర్లు, డాక్టర్లు, రాజకీయ నాయకులు రెక్కలు కట్టుకుని వాలారు. శాలిపోయిన విమానాన్ని పరిశీలించారు. దాని చుట్టూ మిలిటరీ కాపలా పెట్టారు. చనిపోయిన వాళ్ళల్లో ఇద్దరిని అతి కష్టంమీద పోల్చుకున్నారు. వారివారి బంధువులకు కబురుచేశారు. మిగిలిన రెండు శవాలనూ వెట్టి వాళ్ళ సహాయంతో ఆ తాటితోపులోనే దహనం చేయించారు.

తర్వాత ఆ మిలిటరీ ఆఫీసర్లు మునసుబుగా రింటోల్లో వున్న క్షతగాత్రుని పరిశీలించారు. అతను స్పృహలేకుండా పడివున్నాడు. బరువుగా వూపిరి పీలుస్తున్నాడు. అతని జేబులు తడిమి చూశారు. ఏవో కాగితాలు దొరికాయి. "డి. డి. కర్. పైలెట్ నెం. 732" అని పోల్చుకున్నారు అతన్ని.

డాక్టర్లు పైలెట్‌ను పరీక్ష చేశారు. ఇంజెక్షన్లు ఇచ్చారు. కాలిపోయిన వ్రదేశాలో కట్టు కట్టారు. రాత్రి పది గంటలకు కొంచెం కదిలాడు. పైలెట్. పన్నెండుగంటలకి కొంచెం మూలిగాడు. తెల్లవారుఝామున కళ్ళు తెరిచి ఇంటి కప్పువైపు చూశాడు. బాధగా మూలిగాడు. మళ్ళీ కళ్ళు మూసుకున్నాడు.

మిలిటరీ ఆఫీసర్లు ఆ పైలెట్‌ను ఢిల్లీ తీసుకుపోతామన్నారు. కాని డాక్టర్లు అతన్ని పది రోజుల వరకూ కదపడానికి వీలే దన్నారు. ఆఫీసర్లు మునసుబుగారిని ఎంతో మెచ్చుకున్నారు ఆ పైలెట్‌కు ఆశ్రయ మిచ్చి రక్షించినందుకు. మూడు వందల రూపాయలు బహుమతిగా కూడా ఇచ్చారు. ఇద్దరు డాక్టర్లనూ, ఇద్దరు ఆఫీసర్లనూ పట్టణంలో వుంచి రోజూ వచ్చి చూడమన్నారు. వెలుగు రాకుండానే అందరూ వెళ్లిపోయారు.

కోడి కూసింది; తెల్లవారింది. సంక్రాంతి పండుగ ఆ పల్లెలో పండుగ హడావుడి అంతగా లేదు. ఎక్కడ చూసినా విమానం వింతే చెప్పుకుంటున్నారు. జనం తండోప తండాలుగా వచ్చి మునసుబుగారింటో వున్న పైలట్‌ను విరగబడి చూస్తున్నారు. అతనికి కొంచెం స్పృహ వచ్చింది. ఎనిమిది గంటలకి మళ్ళీ డాక్టరు వచ్చారు. ఇంజక్షన్ చేశారు. పైలట్ కళ్ళు తెరచి అందరినీ వూ వెర్రిగా చూస్తున్నాడు. బాధగా మూలుగుతున్నాడు.

మునసబు 'చెంచయ్య' పల్లెలో పేరుబడ్డ మోతుబరి. పదిహేను ఎకరాల మాగాణి వ్యవసాయం చేస్తున్నాడు. ఒక్క కొడుకూ, ఒక్క కూతురూ, కొడుకు పట్టణంలో చదువుకుంటున్నాడు. కూతురు 'నిర్మలకి' ఇరవై యేళ్ళు నిండకుండానే మాంగల్యం మంటగలసింది. చెంచయ్య పుట్టెడు దుఃఖం దిగమ్రింగుకుని, కంటికి రెప్పలా కాపాడుకుంటున్నాడు కూతుర్ని. ఐదు ఎకరాల పొలం ఆమె పేర వ్రాశాడు. చెంచయ్య పెళ్ళాం పక్షవాతంతో మంచం పట్టింది. తల్లికి పరిచర్యలు చేస్తూ, పూజా పునస్కారాలు చేసుకుంటూ గడుపుతోంది నిర్మల.

చెంచయ్యది పెద్ద మండువా లోగిలి. విధి గదిలో పైలెట్‌కు మంచం వేయించాడు. పగలంతా అతనికి పరిచర్య చెయ్యడానికి ఒక పాలేరును వుంచాడు. రాత్రిళ్ళు తనూ, నిర్మలా కలిసి కనిపెట్టుకుంటారు అతన్ని. గంట గంటకీ టింపరేచర్ చూడాలి. పుస్తకంలో నోట్ చెయ్యాలి. రెండేసి గంటల కొకసారి మందివ్వాలి.

కొత్తతో నిర్మలకు ఆ గదిలో వెళ్లడమంటే భయంచేసేది. అతన్ని చూస్తే నిలువునా వణికిపోయేది. మోకాళ్ళ వరకూ పెద్ద పెద్ద కట్టు, రెండు చెంపల నిండా గాజు గుడ్డలు, సల్లగా, ఒత్తుగా ఉంగరాలు తిరిగిన గడ్డం, తోటకు పొయిన కళ్ళు, రెప్ప వెయ్యకుండా చూసే వెర్రి చూపు, మాతోలోని కేక మెట్టప్పుట్టు భయంకరమైన మూలుగు—ఇవన్నీ చూసి గజగజలాడిపోయేది నిర్మల. క్షయగ్రస్తుడై, వికారియైన తన భర్తకి రెండేళ్లు సేవ చేసింది కాని ఇంత భయంకరంగా కనబడలేదతను. తండ్రి ప్రక్కన వుంటేనే కాని ఆ గదిలోకి వెళ్ల లేకపోయేది. కాని, క్రమంగా నాలుగు రోజుల్లో అలవాటైపోయింది. అతనిమీద కీ విదమైన జాలి కూడా కలిగింది.

సంక్రాంతి వెళ్లి నాలుగు రోజు లయింది. ఏవో పనిమీద పట్టణం వెళ్లాడు చెంచయ్య. రాత్రి ఎనిమిది గంటలయింది. వీధి గదిలోంచి "అమ్మో! అయ్యో!" అంటూ మూలుగు వినబడింది. నిర్మల పరుగెత్తుకొని వెళ్లింది. ఆమెను చూడగానే మూలుగు మానేసి గోడవైపు ముఖం త్రిప్పుకుని పడుకున్నాడు పైలట్. "ఏం కావాలండీ?" అని అడిగింది నిర్మల.

"మంచినీళ్లు" అన్నాడు ఆమె వైపు తిరగకుండానే. సిమెంటు నేలమీద ట్రంకు పెట్టె ఈడుస్తున్నట్లుంది గొంతు. అతను మాట్లాడడం ఇదే మొదలు. ఇంతవరకూ నన్నగా మూలుగు తప్ప ఒక్క మాట కూడా మాటా డలేదు. నిర్మల కొంచెం ఆశ్చర్యంగా చూసింది అతనివైపు. లోపలికివెళ్లి మంచినీళ్లు తీసుకువచ్చింది. తలగడ దిండ్లకి జేరబడి త్రాగాడు అతను. ఒక నిమిషం ఇంటి కప్పువైపు చూశాడు. తర్వాత గోడమీద వున్న ఫొటో వైపు చూశాడు. పెళ్లి ఫొటో. కర్పూరదండలతో, కళ్యాణపు బొట్టులతో, పసుపు బట్టలతో వున్నారు వధూవరులు. తర్వాత గుమ్మం వద్ద నిలుచున్న నిర్మల ముఖంలోకి చూశాడు. నుదుట తిలకం లేదు. తల దువ్వుకోలేదు. తెల్లటి చీర ధరించింది. మళ్ళీ ఫొటో వైపు చూశాడు. చిరునవ్వు నవ్వుతోంది పెళ్లి కూతురు. తిరిగి నిర్మల మొహంలోకి చూశాడు. విషాదం పెదవులమీద నాట్యం చేస్తోంది. దీర్ఘంగా నిశ్వసించాడు. పక్కకి తిరిగి పడుకున్నాడు. కళ్ళు మూసుకున్నాడు. నిర్మల లోపలికి వెళ్లిపోయింది.

చెంచయ్య ఇంకా ఇంటికి రాలేదు. పెరటిలో తులసి కోటకు జేరబడి కూర్చుంది నిర్మల. ఆకాశంలోకి చూస్తోంది. వలువని చీకటిలో నక్షత్రాలు మిల మిలలాడుతున్నాయి. నీలం పింగాణీ ప్లేటులో దానిమ్మ గింజలు వెదజల్లినట్లున్నాయి. ఇంతలో దిక్కుల భుజాలు పట్టుకుని వూపేస్తున్నట్లు శబ్దం వినబడసాగింది.

శ్రీ
తంగిరాల సుబ్బారావు

ఆకాశంలో విమానం ఎగురుతోంది వచ్చని కాంతి వెదజల్లుతోంది. చెరువులో చేపలా ఈదుతోంది. నిర్మల తన మామ వున్న విమానంతోపాటే జరుపుతోంది. పడమర వంపులో బయలుదేరిన విమానం క్రమంగా తూర్పువంపులో అదృశ్యమై పోయింది. మొదట చిక్కగా వినబడిన శబ్దం క్రమంగా పలుచనై నక్షత్రాల నవ్వులతో కలిసిపోయింది.

పది సంవత్సరాల క్రితం మిలిటరీలో జేరిపోయిన మేనత్త కొడుకు జ్ఞాపకం వచ్చాడు నిర్మలకు. తన కప్పుడుపదకొండో ఏడు. సూర్యాబావకి పదిహేనేళ్లు. అత్తయ్య వచ్చి తన తండ్రిని నాలుగు రోజులు బ్రతిమాలింది. పిల్ల పుప్పవతి అవకుండా పెళ్లి చేసెయ్యమని కాళ్లా వేళ్లా బ్రతిమాలింది. "చదువూలేదు, సంధ్యలేదు! స్కూల్ ఫైనల్ రెండేళ్లు తప్పాడు. తగినంత ఆస్తీ కూడా లేదు. వాడి కిట్టా ఇస్తాను మా నిర్మలని?" అన్నాడు తన తండ్రి. తల్లి మొదట నుంచీ ఆ మేనరికానికి వ్యతిరేకమే. తనకిమాత్రం బావ అంటే చాలా ఇష్టంగా వుండేది. ఇప్పటికీ ఇష్టమే మరి, ఎక్కడున్నాడో తెలియదుగాని! నవ్వగా, పాడుగ్గా, ఎర్రగా, మొగలి రేకులా వుంటాడు. పచ్చ దబ్బ పండులాంటి శరీర ఛాయ. నుదుటిమీద ఆంగుళం పొడుగున నన్నని మచ్చ. దాని మీద ఛేరాతుతూ ఉంగరాల జుట్టు— బలే అందంగా వుంటుంది ముఖం! నాన్న అన్న మాట లన్నీ అత్తయ్య బావతో చెప్పింది కాబోలు, పట్టు పట్టి చదివి అక్టోబరులో స్కూల్ ఫైనల్ పరీక్ష పాసయ్యాడు. మళ్ళీ సంవత్సరం బెజవాడ వెళ్లి కాలేజీలో చేరాడు.

తర్వాత ఆరు నెలలకి మిలిటరీలో జేరిపోయాడని తెలిసింది. అత్తయ్య నెత్తీ, నోరూ బాదుకుని ఏడ్చింది. చాటుగా తానూ ఏడ్చింది. వారం రోజుల వరకూ అన్నమే సయించలేదు తనకు. తన తల్లి పీడ వదిలిందని సంతోషించింది. బావ వెళ్లిపోయిన పది రోజులకే తాను పుష్పవతి అయింది. ఆ మర్నాటినుంచీ "పిల్ల డెవ్వరైనా సంబంధం చూడండీ!" అంటూ తండ్రిని వేధించడం మొదలుపెట్టింది తన తల్లి. చెప్పులు అరిగేటట్టు తిరిగాడు నాన్న. మరునటి సంవత్సరం అతి బలవంతంమీద తన పెళ్లి జరిగింది. బావ ఎక్కడున్నాడో, ఏం చేస్తున్నాడో తెలియలేదు. పాపం అత్తయ్య జెంగపెట్టుకునిచనిపోయింది. క్రిందటి సంవత్సరం తెలిసింది—సూర్యం బావ ఢిల్లీలో వుంటున్నాడనీ, విమానాలు నడుపుతున్నాడనీ, నెలకు పన్నెండు వందల రూపాయలు జీతమనీ—కరణంగారి అల్లుడు తన తండ్రితో చెప్పాడు.

భోగిపండుగనాడు తాటి తోపులో విమానం కూలిందని తెలియగానే ఫిట్ వచ్చి పడిపోయింది నిర్మల. పైలట్‌ను ఇంటికి తీసుకురాగానే చెంచయ్య వద్దంటున్నా వినకుండా వీధి గదిలోకి వెళ్లి అతన్ని చూసింది. నుదుటిమీద మచ్చ కనబడింది! త్రుళ్ళిపడింది నిర్మల. జ్వరతో ఇంటిలోకి పరుగెత్తింది. తలగడలో తలదూర్చి రాత్రంతా ఏడ్చింది. అతను సూర్యం బావ కాదనీ, ఎవరో "డి. డి. కర్" అనీ తెల్లవారాక చెప్పాడు చెంచయ్య.

"ఏమిటమ్మా చీకటిలో కూర్చుని ఆలోచిస్తున్నావ్?" అన్నాడు చెంచయ్య లోపలికి వస్తూ.

నిర్మల మాట్లాడలేదు. లేచి నిలబడింది.

చెంచయ్య దీర్ఘంగా నిట్టూర్చాడు. "నాకు తెలుసమ్మా! చీకట్లో ఆకాశంలోకి చూస్తున్నావంటే.... అందులోనూ ఇప్పుడే విమానం కూడా వెళ్లింది...." ఇంత మాట్లాడ లేకపోయాడు చెంచయ్య. బాధ కంఠానికి అడ్డంపడింది. గొంతు బొంగురుపోయింది.

"నేనేమీ ఆలోచించడం లేదు నాన్నా! నువ్వేమీ బాధపడకు" అంది మెల్లగా నిర్మల తులసి ఆకులు అప్రయత్నంగా తుంచుతూ.

"బాధ కాకపోతే మరేమిటి తల్లీ! చేతులారా నీ గొంతు నులిమాను. నిర్దోషంలాంటి మేనల్లుణ్ణి హోగొట్టుకొని అక్షయరోగికికట్టబెట్టాను నిన్ను. మహా పాపంచేశానమ్మా..." అవాంతంగా అక్కడ కుప్పకిందపడి, స్తంభానికి జేరబడి రెండు చేతులతోనూ తల పట్టుకున్నాడు చెంచయ్య.

"బాధపడకు నాన్నా! ఏం చేస్తాం...." అని పోదార్చింది నిర్మల.

* * * *

సరిగ్గా నాలుగు రోజులు గడిచాయి. పెద్దగా తెలతెలవారుతూండగా, మోటతోలుడాలకి తాటి ఆకులు కప్పి, కర్రలు కట్టి, పెద్ద పెద్ద గుడారాలు వేసి, పెద్ద పెద్ద పొయ్యిలు తవ్వి, పెద్ద పెద్ద వంటపాత్రలు పెట్టి, పెద్ద పెద్ద అరటిపళ్ళ గెలలు, పెద్ద పెద్ద కొబ్బరి కాయల గుట్టలు, పెద్ద పెద్ద పనసకాయలు, పెద్ద పెద్ద గుమ్మడికాయలు, పెద్ద పెద్ద బియ్యపు బస్తాలు, పెద్ద పెద్ద కందిపప్పు బస్తాలు, పెద్ద పెద్ద కూరగాయల గుట్టలు, పెద్ద పెద్ద పప్పుదినుసుల గుట్టలు, పెద్ద పెద్ద పాలడబ్బాల గుట్టలు, పెద్ద పెద్ద పెరుగు కుండలు, పెద్ద పెద్ద నెయ్యి డబ్బాలు, పెద్ద పెద్ద పంచదార బస్తాలు, పెద్ద పెద్ద కర్పూరపు దండలతో, కళ్యాణపు బొట్టులతో, పసుపు బట్టలతో వున్నారు వధూవరులు. తర్వాత గుమ్మం వద్ద నిలుచున్న నిర్మల ముఖంలోకి చూశాడు. నుదుట తిలకం లేదు. తల దువ్వుకోలేదు. తెల్లటి చీర ధరించింది. మళ్ళీ ఫొటో వైపు చూశాడు. చిరునవ్వు నవ్వుతోంది పెళ్లి కూతురు. తిరిగి నిర్మల మొహంలోకి చూశాడు. విషాదం పెదవులమీద నాట్యం చేస్తోంది. దీర్ఘంగా నిశ్వసించాడు. పక్కకి తిరిగి పడుకున్నాడు. కళ్ళు మూసుకున్నాడు. నిర్మల లోపలికి వెళ్లిపోయింది.

సూర్యుడు అస్తమించబోతున్నాడు. అందరూ బయలు దేరారు. చెంచయ్యగారి మైసూరెడ్డి బండిమీద పైలెట్‌ను బీట్లో విమానం దగ్గరకు చేర్చారు. తిరిగి ఆఫీసర్లందరూ చెంచయ్యగారికి కృతజ్ఞత చెప్పారు. పైలెట్‌ను బండిమీదనుండి దింపారు. అతను లేవలేదు. మోకాళ్ళ వరకూ తీసివెయ్యాలన్నారు' డాక్టర్లు. ఢిల్లీ వెళ్లాక ఆపరేషన్ చేస్తామన్నారు.

చెంచయ్యగారినిదగ్గరకురమ్మన్నాడు పైలెట్. రెండు చేతులతోను ఆయన కాళ్ళు స్పృశించి కళ్ళకద్దుకున్నాడు. కృతజ్ఞతా పూర్వకంగా కళ్ళలో నీళ్ళు తిరిగాయి. పైలెట్‌ను విమానంలోకి ఎక్కించారు. ఆఫీసర్లందరూ విమానం ఎక్కారు. పావుగంటసేపు బీట్లో ఆటూ ఇటూ పరుగెత్తి, ఆకాశంలోకి ఎగిరిపోయింది విమానం.

తన బండిమీద వెనక్కి వచ్చాడు చెంచయ్య. గుండె దడదడలాడుతుంది. ఇంటిలో అడుగు పెట్టాడు. సావిట్లో వీధి కిటికీ దగ్గరగా స్పృహ లేకుండా పడివుంది నిర్మల. "అయ్యో తల్లీ!" అని ఏడుస్తూ ఆమెను ఎత్తుకొని మంచంమీద పడుకోబెట్టాడు. వంటింట్లో కుండలోంచి చల్లని నీళ్ళుతెచ్చి ఆమె ముఖంమీద చల్లాడు. అయిదు నిమిషాలకి స్పృహ వచ్చింది. "నా.....న్నా.....!" అది నిర్మల దీనాతిదీనంగా.

"ఎందుకు తల్లీ?" అన్నాడు చెంచయ్య కళ్ళు తుడుచుకుంటూ.

"ఆ కాలిపోయిన విమానంలో ఆ తాటి తోపుల్లో, గచ్చు పాదల్లో.....బావ కూడా...." ఇంక మాట్లాడలేకపోయింది. ముఖం ప్రక్కకి త్రిప్పుకుని వెక్కి వెక్కి యేడుస్తోంది.

"లేదు తల్లీ! పేరును బోలిన పేరుండవచ్చుకదూ!" అన్నాడు చెంచయ్య పొర్లివస్తున్న దుఃఖాన్ని ఆపుకుంటూ, తన జవాబు తనకే సంతృప్తి కలిగించలేదు.

ప్రొద్దు గుంకింది. చీకట్లు ముసురుకున్నవి. నిర్మల శరీరం జ్వరంతో కాలిపోతోంది. ఒంటిమీద పేలాలు వేగేటట్లావుంది వేడి. చెంచయ్యవార్యులగారిని పిలుచుకొచ్చాడు. రెండు మాత్రలిచ్చి, ఏమీ భయపడనక్కరలేదనీ, తెల్లవారేసరికి తగ్గిపోతుందనీ చెప్పి వెళ్లిపోయాడు.

అర్ధరాత్రి మెలుకవ వచ్చింది నిర్మలకి. కళ్ళు మండిపోతున్నాయి. ముక్కులోంచి నిశ్వాసాలు మంటల్లా వస్తున్నాయి. తలపోటు గుసపాలతో కుమ్ముతోంది. మెల్లగాలేచి మంచం దిగింది. తూలిపడబోయింది. మంచం పట్టుకుని నిలబడింది. గది అంతా కలయజూసింది. గుమ్మంలో దగ్గర చాపమీద గుర్రుపెట్టి నిద్ర పోతున్నాడు చెంచయ్య. సావిట్లోంచి తల్లి దగ్గు వినబడుతోంది. వీధిలో కుక్క మొరుగుతోంది.

ఐదు నిమిషాలు అలానే నుంచుంది నిర్మల. ఒక్కసారిగా ధైర్యం తెచ్చుకుంది. ఆమె నేదో ఆవేశం ఆవహించింది. మెల్లగా అడుగులు వేసుకుంటూ వీధిలోకి నడిచింది. ఎదురింటి గడియారం ఒక గంట కొట్టింది.

అంజనాద్రిని పిండిచేసి లోకమంతా వెదజల్లినట్లుంది చీకటి. దెయ్యాల్లా తలవిరబోసుకుని కూర్చున్నాయి చెట్లు. ఊరంతా నిశ్శబ్దంతో కునికిపాట్లు పడుతోంది. కీచురాళ్ళు గొంతెత్తిగానం చేస్తున్నాయి.

ఊరిబయట తాటితోపులోకి నడిచింది. నిర్మల కాలి పోయిన గచ్చు పాదల దగ్గర పోగులు, పోగులుగా పడివున్నమసి మెత్తగా కాళ్లకి తగిలింది. అనంతమైన దుఃఖం ఆమెను ముంచివేసింది. "బావా!" అంటూ మొదలు సరికిన చెట్టుదగ్గర కూలిపోయింది....."భోగి పండుగ. పెద్ద భోగి మంట. దాని చుట్టూ చిన్న చిన్న పిల్లలు. చిన్న నిర్మల, చిన్న సూర్యం! కేరింతలు, ఈలల కోలాహలం! నిర్మల గౌను అంటుకుంది. పిల్ల లంతా భయంతో పారిపోయారు. సూర్యం వచ్చి గబ గబా ఆర్పేశాడు. ఏడుస్తూన్న నిర్మలని నోదార్చాడు. ముద్దు పెట్టుకున్నాడు. ఎత్తుకుని ఇంటికి తీసుకెళ్లాడు—సంక్రాంతి పండుగ తాటి తోపులో కోడి పందాలు. నెత్తుటి పుడుగులు. గుంపు గుంపులుగాజనం.చిన్నసూర్యం చిన్న నిర్మల చెయ్యి పట్టుకుని జనంలోంచి దూరి కోడి పందాలు చూపిస్తున్నాడు—కాలిపోతూన్న విమానం! పెద్ద పెద్ద మంటలు. కారు చిచ్చులాంటి మంటలు. అందులో మిలిటరీ దుస్తులతో నిలువునా కాలిపోతూన్న సూర్యం బావ!—భయంకరమైన యుద్ధభూమి చేతులు తెగిపోయిన సూర్యం! కాళ్ళు విరిగిపోయిన సూర్యం రక్తంతో తడిసిపోయిన సూర్యం!".....

నిర్మల మనో నేత్రానికి ఇటువంటి దృశ్యాలెన్నో గోచరించాయి. ఇంతలో స్పృహ వచ్చింది. ఎంతో నీరు ఏడ్చింది. జుట్టు పీక్కుంది. దోసిళ్లతో బూడిద తీసుకొని నెత్తిమీద పోసుకుంది. అరచేతిలో అల్యూమినియం రేకులెగింది. రక్తంలో బూడిద ఎర్రబడింది.....

నుడి గాలిలో రివ్వున లేచింది నిర్మల. మేరుపులా మెరిసింది. ప్రభంజనంలా పరుగెత్తింది. అంధకారబంధురంలో అదృశ్యమై పోయింది.....

* * * *

తెలతెలవారుతూండగా, మోటతోలుడాలకి తాటి ఆకులు కప్పి, కర్రలు కట్టి, పెద్ద పెద్ద గుడారాలు వేసి, పెద్ద పెద్ద పొయ్యిలు తవ్వి, పెద్ద పెద్ద వంటపాత్రలు పెట్టి, పెద్ద పెద్ద అరటిపళ్ళ గెలలు, పెద్ద పెద్ద కొబ్బరి కాయల గుట్టలు, పెద్ద పెద్ద పనసకాయలు, పెద్ద పెద్ద గుమ్మడికాయలు, పెద్ద పెద్ద బియ్యపు బస్తాలు, పెద్ద పెద్ద కందిపప్పు బస్తాలు, పెద్ద పెద్ద కూరగాయల గుట్టలు, పెద్ద పెద్ద పప్పుదినుసుల గుట్టలు, పెద్ద పెద్ద పాలడబ్బాల గుట్టలు, పెద్ద పెద్ద పెరుగు కుండలు, పెద్ద పెద్ద నెయ్యి డబ్బాలు, పెద్ద పెద్ద పంచదార బస్తాలు, పెద్ద పెద్ద కర్పూరపు దండలతో, కళ్యాణపు బొట్టులతో, పసుపు బట్టలతో వున్నారు వధూవరులు. తర్వాత గుమ్మం వద్ద నిలుచున్న నిర్మల ముఖంలోకి చూశాడు. నుదుట తిలకం లేదు. తల దువ్వుకోలేదు. తెల్లటి చీర ధరించింది. మళ్ళీ ఫొటో వైపు చూశాడు. చిరునవ్వు నవ్వుతోంది పెళ్లి కూతురు. తిరిగి నిర్మల మొహంలోకి చూశాడు. విషాదం పెదవులమీద నాట్యం చేస్తోంది. దీర్ఘంగా నిశ్వసించాడు. పక్కకి తిరిగి పడుకున్నాడు. కళ్ళు మూసుకున్నాడు. నిర్మల లోపలికి వెళ్లిపోయింది.

సూర్యుడు అస్తమించబోతున్నాడు. అందరూ బయలు దేరారు. చెంచయ్యగారి మైసూరెడ్డి బండిమీద పైలెట్‌ను బీట్లో విమానం దగ్గరకు చేర్చారు. తిరిగి ఆఫీసర్లందరూ చెంచయ్యగారికి కృతజ్ఞత చెప్పారు. పైలెట్‌ను బండిమీదనుండి దింపారు. అతను లేవలేదు. మోకాళ్ళ వరకూ తీసివెయ్యాలన్నారు' డాక్టర్లు. ఢిల్లీ వెళ్లాక ఆపరేషన్ చేస్తామన్నారు.

చెంచయ్యగారినిదగ్గరకురమ్మన్నాడు పైలెట్. రెండు చేతులతోను ఆయన కాళ్ళు స్పృశించి కళ్ళకద్దుకున్నాడు. కృతజ్ఞతా పూర్వకంగా కళ్ళలో నీళ్ళు తిరిగాయి. పైలెట్‌ను విమానంలోకి ఎక్కించారు. ఆఫీసర్లందరూ విమానం ఎక్కారు. పావుగంటసేపు బీట్లో ఆటూ ఇటూ పరుగెత్తి, ఆకాశంలోకి ఎగిరిపోయింది విమానం.

తన బండిమీద వెనక్కి వచ్చాడు చెంచయ్య. గుండె దడదడలాడుతుంది. ఇంటిలో అడుగు పెట్టాడు. సావిట్లో వీధి కిటికీ దగ్గరగా స్పృహ ల